www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 31 | శుక్రవారం | 13 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## వానొస్తే మునుగుడే



3

# అహ్మదాబాద్‌లో కూలిన విమానం..

- విమానం లోపల 242 మంది ప్రయాణికులు
- టేకాఫ్ సమయంలో చెట్టును ఢీకొనడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక సమాచారం.



**గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా ప్యాసింజర్ విమానం కూలిపోయింది. ఆ విమానంలో మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు.**

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. విమానం ప్రమాదానికి గురైన సమయంలో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బందితో సహా 242 మంది ఉన్నారు. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. విమాన పైలెట్ కెప్టెన్ సుమీత్ సభర్వాల్‌కు 8200 గంటల పాటు విమానం నడిపిన అనుభవం ఉన్నట్లు తెలిపారు. ఎయిర్‌ఇండియా బి787 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఘటన



జరిగింది. అహ్మదాబాద్‌లోని మేఘనినగర్ ప్రాంతానికి సమీపంలోని ధార్పూర్ వద్ద ప్రమాదం జరిగింది. ఘటన అనంతరం విమానం నుంచి భారీ పొగలు రావడంతో అటు ఎయిర్ ఇండియా, ఇటు ఎయిర్‌పోర్టు అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు ఇంకా నిర్ధారించలేదు. ఎన్‌డీఆర్‌ఎఫ్, 2లో..



## ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ

తొలిఅడుగు, అహ్మదాబాద్ : అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని 2లో..

## నేడు అహ్మదాబాద్‌కు ప్రధాని మోదీ..!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అహ్మదాబాద్‌లో పర్యటించనున్నారు. గురువారం అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ ఎయిర్ పోర్ట్‌కు సమీపంలో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘోర ప్రమాదంలో ఏకంగా 241 మంది మరణించారు. వీరంత విమానంలో ఉన్నవారు మాత్రమే. అలాగే 2లో..

## దర్యాప్తు కోసం భారత్ వస్తున్న బ్రిటన్ సంస్థ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఎయిరిండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ దుర్ఘటన 2లో..

## హైదరాబాద్‌లో భారీ వర్షం



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ నగరవాసులను గురువారం రాత్రి భారీ వర్షం ముంచెత్తింది. ఏమాత్రం ఊహించని విధంగా ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన నగరంపై విరుచు కుపడటంతో పలు 2లో..




## రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ధాన కార్యదర్శి రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన వివరాలు చూసుకుంటే.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది ప్రభుత్వం, గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌కు 2లో..

## హైకోర్టు స్టేను పట్టించుకోని అధికారులు




సిరిసిల్ల రూరల్,తొలిఅడుగు : రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీఆర్‌ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. కలెక్టర్ ఆదేశాలతో గురువారం సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్‌కు చెందిన రేకుల షెడ్డును కూల్చేశారు. ఈ స్థలంపై హైకోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ 2లో..

## తీవ్ర విచారం వ్యక్తం చేసిన సినీ ప్రముఖులు



తొలిఅడుగు, హైదరాబాద్ : గుజరాల్‌లోని అహ్మదాబాద్ ఎయిర్ సమీపంలో జరిగిన ప్రమాదం యావత్ దేశాన్ని కలిచి వేస్తుంది. 242 మంది ప్రయాణికులతో లండన్ వెళ్లేందుకు బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే ఓ బిడ్డింగ్‌ను ఢీకొని నేలకూలింది. ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మంది ప్రయాణికులతో పాటు బిల్డింగ్‌లో ఉన్న కొంతమంది మెడికల్ స్టూడెంట్స్ కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతితో పాటు, ప్రధాని మోదీ పలువురు రాజకీయ సినీ ప్రముఖులు విచారం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా హీరో రామ్ చరణ్, అల్లు అర్జున్, జాన్వీ కపూర్ సైతం ఈ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన ఫ్లైట్ కొద్ది క్షణాలలో కుప్పకూలి ందనే వార్త తననెంతో కలచి వేసిందని యాక్టర్ జాన్వీ కపూర్ అన్నారు. ఆ బాధని మాటల్లో వర్ణించలేమని ఆమె పేర్కొన్నారు. మరోవైపు విమాన ప్రమాదంలో 242 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడంపై స్టార్ హీరో అల్లు అర్జున్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ వార్త విని తన నా హృదయం ముక్కలైందని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. బాధిత కుటుంబాలకి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు ఆయన రాసుకొచ్చారు. ఇదే 2లో..

## మెట్రో కారిడార్-6 పనులపై హైకోర్టు స్టే..



తొలిఅడుగు, హైదరాబాద్ : వారసత్వ కట్టడాలపై ప్రభావం ఎంత ఉంటుందో సమీక్షించే హెరిటేజ్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ జరపకుండా మెట్రో రెండో దశ కారిడార్-6 పనులు చేపట్టకూడదంటూ హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీచేసింది. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు చేపడుతున్న ఈ మార్గంలో చార్మినార్, ఫలక్‌నుమా వంటి వారసత్వ కట్టడాలపై పడే ప్రభావాన్ని అంచనా వేయకుండా పనులు జరపకూడదని తెలిపింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు మూడు వారాల సమయం ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం కోరడంతో అప్పటివరకు స్టే ఉత్తర్వులు కొనసాగుతాయని పేర్కొంది. యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్(ఏపీడబ్ల్యూఎఫ్) సంస్థ అధ్యక్షుడు మహమ్మద్ రహీమ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్, ఇతర హెరిటేజ్ చట్టాల ప్ర కారం స్వతంత్ర నిపుణుల కమిటీతో వారసత్వ కట్టడాలపై పడే ప్రభావాన్ని మదింపు వేయాల్సి ఉంటుందని, కానీ దాన్ని అమలు చేయలేదని తెలిపారు. దీనిపై గురువారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుక ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ఈ ఏడా ది జనవరి 31న పిటిషన్ దాఖలు కాగా తొమ్మిది వాయిదాలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదని గుర్తించింది.

# అహ్మదాబాద్‌లో కూలిన విమానం..





**మొదటిపేజీ తరువాయి** బీఎస్ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను చేపట్టాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ) అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, అహ్మదాబాద్ నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు రన్‌వే 23 నుంచి బయలు దేరింది. కొద్ది సేపటి తర్వాత విమానం ఏటీసీకి అందుబాటులోకి రాలేదు. విమానం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఎయిర్‌పోర్టు సమీపంలోనే విమానం కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు. విమానం ప్రమాదంపై సర్దార్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ వర్గాలు స్పందించాయి. అహ్మదాబాద్ నుంచి లండన్, గాట్విక్‌కు బయలుదేరిన ఏఐ 171 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం సమీపంలో ప్రమాద గురైనట్లు వెల్లడించింది. ప్రమాదం నేపథ్యంలో పటేల్ అంతర్జాతీయ,విమానాశ్రయాన్ని మూసివేసినట్లు చెప్పింది. తదుపరి నోటీసు వచ్చేవరకు అన్ని విమాన కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు వెల్లడించింది.

## ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ

**మొదటిపేజీ తరువాయి** పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు.

ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. మరోవైపు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

## దర్యాప్తు కోసం భారత్ వస్తున్న బ్రిటన్ సంస్థ



యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో కలిపి మొత్తం 242 మంది ఉన్నట్లు సమాచారం. ఈ భారీ విమాన ప్రమాదంపై దర్యాప్తు చేసేందుకు భారత్ ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. ఈ దర్యాప్తు ప్రక్రియలో పాలుపంచుకునేందుకు బ్రిటన్‌కు చెందిన 'ది ఎయిర్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్' (ఏఏఐబీ) బృందం భారత్‌కు రానుంది. పౌర విమాన ప్రమాదాలు, తీవ్రమైన సంఘటనలపై దర్యాప్తు చేయడంలో ఏఏఐబీకి ప్రత్యేక నైపుణ్యం ఉంది. భారతదేశ నేతృత్వంలో జరిగే ఈ దర్యాప్తునకు తమ బృందం సహాయ సహకారాలు అందిస్తుందని బ్రిటన్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాదానికి గురైన విమానంలో తమ దేశ పౌరులు కూడా ఉన్నందున, భారత దర్యాప్తులో తమకు 'నిపుణుల హెూదా' ఉంటుందని బ్రిటన్ పేర్కొంది. ఈ ఘోర ప్రమాదంలో ఒకే ఒక్క ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. మిగిలిన వారందరూ మరణించి ఉండవచ్చని ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే, మృతుల సంఖ్యను డీఎన్ఏ పరీక్షలు నిర్వహించిన తర్వాతే అధికారికంగా ధృవీకరిస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెల్లడించారు. విమానంలో ప్రయాణిస్తున్న వారిలో 169 మంది భారతీయులు కాగా, 53 మంది బ్రిటన్ జాతీయులు, ఒక కెనడా పౌరుడు, ఏడుగురు పోర్చుగీస్ దేశస్థులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.


# మృత్యుంజయుడు రమేష్ విశ్వాస్‌కుమార్



అక్షర దివిటి డెస్క్ : అహ్మదాబాద్ విమాన ప్రమాద పరిస్థితుల్ని చూసిన ఎవరైనా ఒక్కరంటే ఒక్కరైనా బతికి ఉంటారని అనుకోలేరు. అంత భయానకంగా అక్కడి పరిస్థితులు ఉన్నాయి. చనిపోయిన వారి శరీరాలను కూడా గుర్తించలేరు. అయితే ఒక్క వ్యక్తి మాత్రంచిన్న గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. అతని పేరు రమేష్ విశ్వాస్‌కుమార్ బుచర్వాడా. ఎయిర్ ఇండియా ఫ్లైట్‌లో ప్రయాణీకులలో ఒకరైన రమేష్ విశ్వాస్‌కుమార్ బుచర్వాడా, ఘోర విమాన ప్రమాదం నుండి ఎవరూ ఊహించని విధంగా ప్రాణాలతో బయటపడ్డారు. 38 ఏళ్ల రమేష్, సీటు నంబర్ 11లో కూర్చున్నవారు, ప్రమాద సమయంలో విమానం నుండి దూకినట్లు తెలుస్తోంది. రమేష్ విశ్వాస్ కుమార్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్, ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ఒక ప్రయాణీకుడు బయట పడ్డాడని వార్తా సంస్థ ఏఎన్ఐకి తెలిపారు. "పోలీసులు సీటు నంబర్ 11%ూ%లో ఒక బయటపడిన వ్యక్తిని కనుగొన్నారు. ఆ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణాల సంఖ్య గురించి ఇంకా ఏమీ చెప్పలేము. విమానం జనావాస ప్రాంతంలో కూలినందున మరణాల సంఖ్య పెరగవచ్చు," అని మాలిక్ తెలిపారు.

# నేడు అహ్మదాబాద్‌కు ప్రధాని మోదీ..!





**మొదటిపేజీ తరువాయి** విమానం కూలిన బిల్డింగ్‌లో ఉన్న మెడికల్ విద్యార్థులు కూడా కొంతమంది మరణించారు. వారి సంఖ్య ఎంతనేది ఇంకా తేలాల్సి ఉంది. మొత్తం 230 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది, ఇద్దరు పైలెట్లతో అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం టేకాఫ్ అయిన 32 సెకన్లలోనే ఎయిర్ పోర్ట్‌కు అతి సమీపంలో ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కుప్పకూలిపోయింది. విమానం కూలిన వెంటనే భారీ పేలుడు సంభవించింది. దీంతో విమానంలో ఉన్న వారు అగ్నికి ఆహుతి అయ్యారు. కేవలం ఒకే ఒక్క ప్రయాణికుడు మాత్రమే ఈ దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ.. శుక్రవారం అక్కడ పర్యటించి ప్రమాద స్థలిని పరిశీలించనున్నారు. కాగా ఈ ప్రమాదంలో మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయి. దీంతో మృతదేహాలను గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు అవసరం అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తెలిపారు. వీలైనంత త్వరగా అన్ని మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. ఇప్పటికే హెూం మంత్రి అమిత్ షా అహ్మదాబాద్‌కు చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అక్కడున్న అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం



**మొదటిపేజీ తరువాయి**

ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ ఆకస్మిక వర్షం కారణంగా నగర జీవనం స్తంభించిపోయింది. నగరంలోని హయత్‌నగర్, ఉప్పల్, కోఠి, తార్నాక, సికింద్రాబాద్ వంటి తూర్పు, మధ్య ప్రాంతాలతో పాటు బంజారాహిల్స్, అమీర్‌పేట, సనత్ నగర్ వంటి పశ్చిమ ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురిసింది. ఈ కుండపోత వాన ధాటికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. అనేక రహదారులపై పెద్ద ఎత్తున వరద నీరు చేరడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా కార్యాలయాల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే సమయం కావడంతో పలు ప్రధాన కూడళ్లలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై నిలిచిన నీటిలో వాహనాలు మొరాయించడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా, నైరుతి రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా చురుగ్గా కదులుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రానున్న ఐదు రోజుల పాటు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వారు వెల్లడించారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో గురువారం రాత్రి కురిసిన వర్షం రుతుపవనాల క్రియాశీలతకు నిదర్శనమని, రాబోయే రోజుల్లోనూ ఇలాంటి వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు.

# తీవ్ర విచారం వ్యక్తం చేసిన సినీ ప్రముఖులు

**మొదటిపేజీ తరువాయి** ఘటనపై అటు జూనియర్ ఎన్టీఆర్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విమాన ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మరో నటుడు మంచు విష్ణు కూడా ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం నేపథ్యంలో శుక్రవారం జరగాల్సిన కన్నప్ప ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని కూడా క్యాన్సిల్ చేసుకున్నారు. హీరో రామ్ చరణ్ కూడా ఈ ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

**మొదటిపేజీ తరువాయి** అదనపు బాధ్యతలు అప్పగించగా, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేశ్ కుమార్‌ను నియమించింది. ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాశ్ బాధ్యతలను అప్పగించింది, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ కలెక్టర్‌గా హరిచందన దాసరికి బాధ్యతలు అప్పగించింది ప్రభుత్వం. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఎండీగా జే శంకరయ్యను నియమించగా, రిజిస్ట్రేషన్స్ అండ్స్ స్టాంప్స్ స్పెషల్ సెక్రెటరీగా రాజీవ్ గాంధీ హనుమంతును బాధ్యతలు అప్పగించింది. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా నవీన్ నికోలస్, సమాచార శాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది, ఆర్అండ్ఆర్ కమిషనర్‌గా కిల్లు శివకుమార్ నాయుడును బదిలీ చేయగా, సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని నియమించింది, మహిళా–శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సృజనకు అదనపు బాధ్యతలు అప్పగించగా, నిజామాబాద్ కలెక్టర్‌గా టీ వినయ్ కృష్ణారెడ్డిని నియమించింది, వ్యవసాయ సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్ శివశంకర్‌కు బాధ్యతలు కట్టబెట్టింది. ఇక విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా శివశంకర్‌కు అదనపు బాధ్యతలు

## హైకోర్టు స్టేను పట్టించుకోని అధికారులు


**మొదటిపేజీ తరువాయి** పట్టించుకోకుండా తహసీల్దార్ జయంత్‌కుమార్ ఎక్సకవేటర్‌తో కూల్చేయడం చర్చనీయాంశమైంది. తంగళ్లపల్లి మండలం మండెపల్లికి చెందిన విండో చైర్మన్ దేవదాస్‌గౌడ్ అదే గ్రామంలో సర్వే నెం.374లో 3.25 ఎకరాలు ప్రభుత్వ భూమిని సాదాబైనామా ద్వారా కొనుగోలు చేసుకుని, పీవోటీ యాక్ట్ ప్రకారం తనపేరిట పట్టాచేసుకున్నాడు. అదే స్థలంలో రేకులషెడ్డును గ్రామపంచాయతీ అనుమతితో నిర్మించుకున్నారు. ప్రభుత్వభూమిని కబ్జా చేశారంటూ జనవరిలో దేవదాస్‌పై కేసునమోదుచేసి, జైలుకు పంపిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ఆ భూమిని ఆన్‌లైన్‌లోంచి తొలగించడం గమనార్హం. బెయిలుపై వచ్చిన దేవదాస్‌గౌడ్ హైకోర్టును ఆశ్రయించగా స్టేఅర్డర్ ఇచ్చింది. స్టేఆర్డర్ ఈ నెల 26 వరకు ఉన్నప్పటికీ ఎలాంటి నోటీస్‌లు ఇవ్వకుండా గురువారం తహసీల్దార్ జయంత్‌కుమార్, సిబ్బందితో కలిసి రేకులషెడ్డును తొలగించారు. కోర్టు ఆర్డర్‌ను ధిక్కరించి, తన షెడ్డును కూల్చేయడంపై న్యాయపోరాటం చేస్తామని దేవదాస్‌గౌడ్ పేర్కొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



తొలిఅడుగు, హైదరాబాద్ : జర్నలిస్టుల కుటుంబ సభ్యులను టీయు డబ్ల్యూజే ప్రతినిధులు పరామర్శించారు. రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే కార్యదర్శి, ఎల్ బి నగర్ నియోజకవర్గ నమస్తే తెలంగాణ ఇంచార్జ్ మేకల సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులను యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ గురువారం పరామర్శించారు. టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉప కార్యదర్శి రాములు గౌడ్, కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, హెచ్ యూ జె అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం. డి. సలీమ్ పాషా, మాజీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు శేఖర్ తదితరులతో కలిసి కొత్త పేట లోని కమర్షియల్ టాక్స్ కాలనీలోని సత్యనారాయణ ఇంటికి వెళ్లి ఆరోగ్య సమాచారం యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని రోజుల క్రితం సత్యనారాయణ కు గుండె ఆపరేషన్ జరగటంతో ఇంటికెళ్లి పరామర్శించారు. అదేవిధంగా నాగోల్ ఈనాడు రిపోర్టర్ మేకల గణేష్ ను కూడా పరామర్శించారు. గణేష్ సతీమణి ప్రేమలత ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సబ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ధైర్యం చెప్పారు.

# ఒంటరి వృద్ధులకు రక్షణేది?



తొలిఅడుగు,: వృద్ధులపై జరుగుతున్న దారుణాలతో వారు ఒంటరిగా ఇండ్లలో ఉండాలంటేనే బిక్కు బిక్కుమంటూ భయంతో గుడపాల్సిన పరిస్థితి నెలకొంటున్నది. నగరం నడిబొడ్డున, నగర శివార్లలోనూ ఇదే పరిస్థితి నెలకొనడంతో వృద్ధులకు రక్షణ లేకుండాపోతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో చాలా మంది ఒంటరి వృద్ధులు ఉంటారు. పిల్లలు ఉద్యోగాల నిమిత్తం విదేశాలు, స్వదేశాల్లో ఉండడం, చాలా మంది ఒంటరిగానే ఉంటున్నారు. అసలే వారికి ఆరోగ్య పరమైన ఇబ్బందులతో ఆందోళనల్లో ఉంటుంటారు. అలాంటి వారిని అక్కున చేర్చుకోవాల్సిన సమాజంలోని కొందరు నేర స్వభావం కల్గిన వాళ్లు వారిపై అఘాయిత్యాలకు సైతం పాల్పడుతున్నారు. వృద్ధులపై నేరాలకు పాల్పడుతున్న వారిలో చాలా మంది తెలిసిన వాళ్లే ఉంటున్నారు. ఒంటరి వృద్ధుల హత్యలు.. లైంగికదాడి యత్నాలు%ా% వృద్ధులను దోచుకోవడం%ా% వారి వద్ద దొంగతనం చేయడం వంటి కేసులు తరచూ పోలీస్‌స్టేషన్లకు వస్తున్నాయి. వారి సొంత పనులు చేసుకునేందుకు వారిలో సత్తువ లేకుండా పోతున్న సమయంలో వారిపై దాడులు చేయడం సభ్యసమాజమే సిగ్గుపడాల్సిన పరిస్థితి. అయితే నేర స్వభావం ఉన్న వాళ్లు మద్యం, గంజాయి మత్తులోనూ ఈ దారుణాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడవుతున్నాయి. దీంతో పాటు వృద్ధులను లక్ష్యంగా చేసుకొని వారిని హత మార్చి ఆస్తులను కొట్టేయాలనే దుర్బిద్ధి కొందరిలో ఉంటుంది. ఇలా ఒక్కొక్కరూ ఒక్కో ఆలోచనతో వృద్ధులను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం ఆందోళన కల్గిస్తోంది. తాజాగా హైదరాబాద్ శివారులోని యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో 90 ఏండ్ల వృద్ధురాలిపై గంజాయి, మద్యం మత్తులో యువకులు లైంగికదాడికి యత్నించిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇలాంటి ఘటనలకు తావులేకుండా ఉండేందుకు పోలీసులు ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకొని, నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు

# వానొస్తే మునుగుడే



- ట్రాక్టర్లతో నీటిని తోడాల్సిన పరిస్థితి
- హైదరాబాద్?లో భారీ వర్షం
- నీట మునిగిన వాణిజ్య సముదాయాలు, ప్రైవేటు ఆసుపత్రుల సెల్లార్లు
- చందానగర్‌లో కొత్తగా నిర్మిస్తున్న ప్లైఓవర్ పనులే కారణమంటున్న యజమానులు
- వరద నీటిలో మునిగిన ప్రభుత్వ పాఠశాల

తొలిఅడుగు, చందానగర్: వానొస్తే … నగరంలో ఆయా ప్రాంతాలు మునగక తప్పడం లేదు. చిన్నపాటి వర్షం కురిసినా ఆయా కాలనీలన్నీ వరదలతో నిండిపోతున్నాయి. పూర్తిగా వర్షాకాలం ఆరంభం కాకముందే నగరంలో పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార, వాణిజ్య సంస్థల వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. అయితే విచ్చలవిడిగా చేపట్టిన నిర్మాణాలు కూడా డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. చిన్నపాటి వర్షం కురిస్తేనే ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొంటున్నారు. ఎక్కడి కాలనీలు అక్కడ జలమయమై చెరువులను తలపిస్తున్నాయి. హైదరాబాద్ చందానగర్ జాతీయ రహదారిపై కురిసిన వర్షాలకు వాణిజ్య సముదాయాలు, ప్రైవేటు ఆసుపత్రుల సెల్లార్లు నీట మునిగాయి. దాదాపు మూడు గంటల పాటు పదికి పైగా ట్రాక్టర్లతో నీటిని తోడే ప్రయత్నం చేసినప్పటికీ, పరిస్థితి అదుపులోకి రాలేదు. షాపుల యజమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ అధికారుల నుంచి ఎలాంటి సహాయం అందడం లేదని ఆరోపించారు.

- సరైన చర్యలు తీసుకోండి ..

చందానగర్‌లో కొత్తగా నిర్మిస్తున్న ప్లైఓవర్ పనులే ఈ వరదలకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమ భవనాలు నిర్మించినప్పటి నుంచి ఇప్పటి వరకు సెల్లార్లలోకి వరద నీరు రావడం ఎప్పుడూ జరగలేదని పేర్కొంటున్నారు. ప్లైఓవర్ పనుల వల్లే ఈ సమస్య తలెత్తిందని వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని బాధిత యజమానులు కోరుతున్నారు. అదికారులు పనులు మధ్యలోనే నిలిపివేయడంతో వరద నీరు వచ్చి చేరుతుందన్నారు. సంబందిత అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కూడా ముంపునకు కారణం అవుతుందని వాపోతున్నారు. అయినప్పటికీ అధికారులు మాత్రం నిర్లక్ష్యం వీడడం లేదంటున్నారు. వర్షాకాలం ఆరంభంలోనే పరిస్థితి ఇలా ఉంటే భవిష్యత్తు లో పరిస్థితి మరింత అద్వానంగా మారే అవకాశం ఉందని వాపోతున్నారు. వర్షం నీరంతా సెల్లార్లలోకి చేరుతుందని పేర్కొంటున్నారు. ప్లైఓవర్ వల్లే వర్షం నీరు అంతా నిలిచి చెరువులనహ తలపించడంతో పాటు సెల్లార్లలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. యాజమానులు "చందానగర్?లో పడిన వర్షానికి వాణిజ్య సముదాయాలు, ప్రైవేటు ఆసుపత్రుల సెల్లార్లు నీట మునిగాయి. జీహెచ్ఎంసీ అధికారులకు సమస్య గురించి చెప్పిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. సొంత డబ్బులతో సెల్లార్లలోకి చేరిన వరద నీరు ట్రాక్టర్లతో బయటకు తోడేస్తున్నట్లు తెలిపారు.. ప్లై ఓవర్ పనుల వల్లే ఈ సమస్య వచ్చిందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం తమ సమస్యలపై స్పందించాలని కోరుతున్నారు. నిర్లక్ష్యం చేయకుండా వర్షాలు ముదరక ముందే ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొంటున్నారు.

-వరద నీటిలో మునిగిన ప్రభుత్వ పాఠశాల

మరోవైపు గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్ మదీనాగూడలోని ప్రభుత్వ పాఠశాల వరద నీటిలో మునిగిపోయింది. పాఠశాల పునఃప్రారంభమైన మొదటి రోజునే ఈ పరిస్థితి తలెత్తడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం పాఠశాలకు చేరుకున్న ఉపాధ్యాయులు, సిబ్బంది తక్షణమే నీటిని తొలగించే పనులను చేపట్టారు. అయినప్పటికీ రెండు గదుల్లో ఇంకా వరద నీరు నిలిచిపోవడంతో ఆ గదుల్లోని విద్యార్థులను పక్క గదులకు తరలించి బోధన కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభమైన రోజే ఇలాంటి ఘటన జరగడం పట్ల విద్యార్థులు,

**చందానగర్‌లో సెల్లార్లలోకి చేరిన వరద నీరు**

తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరుతున్నారు. దీనికి తోడు పాఠశాలల భవనాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలనే లేకుంటే శిథిలావస్థకు చేరిన వాటితో తిప్పలు తప్పవంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని బడులను బాగు చేయాలని, పాఠశాలల్లో ఎటువంటి ముంపునకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఓ వైపు హైడ్రా అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని భవనాలను కూలుస్తున్నప్పటికీ అంతే వేగంగా విచ్చలవిడిగా నిర్మాణాలు జరగడం సెల్లార్లకు అనుమతి లేకపోయినా నిర్మించడం ఒక కారణం అయితే విచ్చల డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండడం మరో కారణమని చెప్పవచ్చు. వర్షాలు వస్తే నగరం నరకం చూడాల్సిన పరిస్థితి. ఎక్కడ ఏ మూలన ప్రమాదం పొంచి ఉంటుందో తెలియని పరిస్థితి. అయినా అధికారులు మాత్రం అప్రమత్తంగా వ్యవహరించకపోవడం నిర్లక్ష్యానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఇప్పటికైనా వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది . లేకుంటే వర్షాలకు జన జీవనం అతలాకుతలం కాక తప్పదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## జి.డి.ఆర్ పాఠశాలలో వినూత్న కార్యక్రమం







తొలి అడుగు, గజ్వేల్, జూన్ 12 : రాష్ట్రమంతటా పాఠశాలలు ప్రారంభమైన శుభవేళ గజ్వేల్ జి.డి.ఆర్ పాఠశాల యాజమాన్యం వినూత్న కార్యక్రమానికి తెర లేపింది. పాఠశాలకు మొదటిరోజు పిల్లలతో పాటు తల్లిదండ్రులను కూడా పిలిపించి, పిల్లలచే తల్లిదండ్రులకు పాదపూజ చేయంచి, గులాబి రెక్కలు పిల్లల నెత్తిన చల్లించి ఆశీర్వాదాలు ఇప్పించింది. తల్లిదండ్రుల ఆనందం ఐశ్వర్యం తృప్తి భోగం యోగం అంతా బిడ్డలా క్షేమంలోనే ఉన్నాయని పెంపకంలో తేడాలుండొచ్చు కాని తల్లిదండ్రుల మమకారంలో వివక్షకు తావు ఉండదని తల్లిదండ్రుల దృష్టి బిడ్డలకు వెలుగుదారి పరుస్తుందని తల్లిదండ్రుల సంకల్పం బిడ్డలకు శ్రీరామరక్ష అని పాఠశాల వ్యవస్థాపకులు నర్సింహ రెడ్డి అన్నారు. అమ్మ ప్రాణం పోసి రూపమిస్తే ఆరూపాన్ని తీర్చిదిద్ది వ్యక్తిత్వమిచ్చే శక్తి నాన్నకున్నదని, అమృతం దొరికితే పంచుకునేవాళ్ళు దేవతలైతే అదే అమృతం దొరికితే పిల్లలకు పెట్టేవాళ్ళు అమ్మానాన్నలని కార్యక్రమంలో పాల్గొన్న చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్ అన్నారు. తల్లిదండ్రులను అగౌరవపరచే ఈ సమాజంలో ఇలాంటి కార్యక్రమం వల్ల చిన్నప్పటి నుండి పిల్లల్లో తల్లిదండ్రులన్న దైవ సన్నిభులు అనే భావన ఏర్పడుతుందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆటస్థలాన్ని విజయలక్ష్మి నరసింహా రెడ్డి దంపతులు రిబ్బెన్ కట్ చేసి ప్రాంభించారు. చదువుతో పాటు కళలు, సంస్కృతీ సంప్రదాయాలు వినయం విజ్ఞానము విచక్షణతో కూడిన చదువు జి.డి.ఆర్ పాఠశాలలో నేర్పిస్తున్నామని ప్రిన్సిపాల్ వల్లపురెడ్డి శిల్పరెడ్డి కరెస్పాండంట్ మనోజ్ కుమార్ రెడ్డి అన్నారు మరియు ఉపాధ్యాయులు పోషకులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి,


- నకిలీ విత్తనాలు అమ్ముతున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలి
- మల్లన్న సాగర్ ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలి
- సిపిఐ ఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సందబోయిన ఎల్లయ్య




తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 12 : రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, కల్తీ విత్తనాల అమ్ముతున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున మండల కమిటీ సమావేశం బండ్ల స్వామి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరికీ అవసరమైన అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంచాలని, యూరియా కొరత నివారించాలని అన్నారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్యాకేజీలు పూర్తిస్థాయిలో ఇవ్వాలని, ప్లాట్ల, ఇండ్ల లో రిజిస్ట్రేషన్ వెంటనే పూర్తి చేయాలని అన్నారు మల్లన్న సాగర్ గ్రామాలు వచ్చి ఆరు సంవత్సరాల దాటిన సమస్యలు పరిష్కరించకపోవడం విచారకరమని అన్నారు. బకాయి పడిన గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక కోడులు రద్దు చేయాలని కార్మిక వర్గం జూలై 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, సిపిఎం పార్టీగా పూర్తిస్థాయి మద్దతు ఇస్తున్నట్లు తెలపడం జరిగింది. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపడతామని ప్రజలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రంగారెడ్డి, మండల కమిటీ సభ్యులు ఐలయ్య రాజు స్వామి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పగడేరు గ్రామానికి రాకపోకలు అంతరాయం

- సగం సగం పనులు చేసి వదిలేసిన కాంట్రాక్టర్
- ఈ రోడ్డు పనుల వైపు చూడని అధికారులు







తొలిఅడుగు, మణుగూరు, జూన్ 12 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామానికి వెళ్ళడానికి ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. సాంబాయిగూడెం నుంచి పగిడేరు వెళ్లే రోడ్డు వర్షాలకు కొట్టుకుపోవడం జరిగింది. ఈ రోడ్డుపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం టెండర్ పిలిచారు. సదరు కాంట్రాక్టర్ గోతులు తీసి పిల్లరులు వేసి వదిలెయ్యడంతో గత రెండు మూడు రోజుల క్రితం వర్షాలకు పక్కన నుంచి వెళ్ళడానికి ఏర్పాటు చేసిన సాధారణ రహదారి మట్టి మొత్తం తడిసి బురదమయం అయ్యింది. దాని వల్ల చిన్న వాహనాలు వెల్లడినికి చాలా ఇబందులు ఎదురు అవుతున్నాయి. సదరు కాంట్రాక్టర్ సగం సగం వంతెన పనులు ఆపేసి చాలా రోజులు గడుస్తున్నా అధికారులు ఇటువైపు కూడా చూడటం లేదని,తక్షణమే అధికారులు స్పందించి వంతెన పనులను వేగవంతం చేయాలని, వంతెనకు సంబందించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పగిడేరు గ్రామానికి చెందిన జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్ప రవికుమార్ దొర డిమాండ్ చేశారు.

## భూభారతి తో రైతుల ముఖాల్లో సంతోషం కొమ్ము విజయ్ కుమార్



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 12 : భూభారతితో రైతుల ముఖాల్లో సంతోషం కనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ %ాజ% సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ అన్నారు. ఈనెల మూడు తారీఖున మొదలైన రెవెన్యూ సదస్సుల్లో భాగంగా ఈరోజు జప్తి నాచారంలో గ్రామంలో స్థానిక తహసీల్దార్ గారి సమక్షంలో రెవిన్యూ సదస్సు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ పాల్గొని రైతుల తో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్యామ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 342 దరఖాస్తులు రైతుల నుంచి వచ్చాయని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇలాంటి గొప్ప అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయుసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు పబ్బోజు వీర బ్రహ్మమ్, ఆకారం సరోజ శ్రీనివాస్, సీనియర్ పత్రికేయులు ముస్త్యాల యాదగిరి, అంకిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ నర్సింగ రావ్ ముస్త్యాల మహిపాల్, కిషన్, సంజీవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ శాసన సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తొందరగా కోలుకోవాలని పూజలు




తొలిఅడుగు, జనగాం, జూన్ 12 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని పూజలు నిర్వహించారు. జనగామ పట్టణం పోచమ్మ గుడి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారిని వేడుకున్నారు. గురువారం ఉదయం జనగామ పట్టణం పోచమ్మ గుడి ఆలయంలో మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ పట్టణం పోచమ్మ గుడి ఆలయంలో108 కొబ్బరికాయలు కొట్టి జనగామ శాసన సభ్యులు పెద్దలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి యశోద హాస్పిటల్ నుండి తొందరగా కోలుకోవాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బీజాల నవీన్ గుప్తా పంతులు ప్రభాకరు అనంతల ఆంజనేయులు, కోయిడ శ్రీనివాస్ రఘు ఠాగూర్ చల్ల శివ దేవరకొండ నరేందర్ కారంపొడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ సాగర్ పరిసర ప్రాంతాలను సందర్శించిన గజ్వేల్ ఏసిపి నరసింహులు




తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 12 : ప్రాజెక్టుల వద్దకు వెళ్లి లోతు తెలియకుండా ఫోటోల కోసం సెల్ఫీల కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దని పిల్లలు జాగ్రత్త, పిల్లల పై ఓ కన్నేసి ఉంచాలని పిల్లల బాద్యత తల్లిదండ్రులదేనని ఈత కోసం సరదా విషాదంగా మారకుండా చూసుకోవాలని ఏసీపీ నరసింహులు సూచించారు. పిల్లలు సరదా కోసం చూడడానికి ఈతకు వెళ్లి తల్లిదండ్రులను తీరని దుఃఖం మిగిల్చొద్దన్నారు. కొండపోచమ్మ సాగర్, వద్ద కూడా పెట్రోలింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి నరసింహులు మాట్లాడారు. ప్రాజెక్టుల, చెరువులలో కుంటలలో, వాగులలో సరదా కోసం చెరువులు.. బావులకు వాగులు ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలి. లేదంటే ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఈత నేర్పించాలని ఉద్దేశం ఉంటే తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకుని వెళ్లాలని సూచించారు. ఒంటరిగా మరియు ఫ్రెండ్స్ తో పిల్లలను ఈతకు పంపవద్దని తెలిపారు. పిల్లల గురించి తల్లిదండ్రులు సమయం కేటాయించాలన్నారు.కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు, స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని ఏమైనా కొత్త విషయాలు నేర్పించాలి సూచించారు. తల్లిదండ్రులు వెంబడి తీసుకుని వెళ్లిన పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలని సూచించారు. పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందన్నారు.ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు అర్ధాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేనిదని పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రత్యేకంగా పండుగ దినాలు సెలవు రోజులలో ప్రాజెక్టు వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు సందర్శనకు వచ్చేవారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రాజెక్టు లోపలికి వెళ్లవద్దని సూచించారు. ప్రతి శనివారం ఆదివారం కూడా ప్రాజెక్టు వద్ద పోలీస్ పెట్రోలింగ్ ను ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక నిధికి విద్యుత్ శాఖ మాజీ ఉద్యోగి లక్ష రూపాయల విరాళం



తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 12 : భారత దేశ రక్షణ కొరకు, భారత ప్రజల సుఖశాంతుల కొరకు పనిచేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు మరవలేనివని వారి సంక్షేమానికి భారత దేశ పౌరునిగా సాయుధ దళాల పతాక నిధికి లక్ష రూపాయల చెక్కును కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) విద్యుత్ శాఖ ఉద్యోగి (రిటైర్డ్) కామారెడ్డి వాస్తవ్యులు ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల అధికారి.డి.రమేష్ కి అందజేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి రమేష్ రిటైర్డ్ అధికారి కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) ని శాలువతో సత్కరించి అభినందించారు. కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) ని స్ఫూర్తిగా తీసుకొని కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుండి వ్యాపారస్తులు, ప్రజలు దేశ రక్షణలో విధులు నిర్వహిస్తున్న సైనికులకు,వారి కుటుంబాలకి స్వచ్ఛందముగా విరాళాలను అందించి ఆదుకోవాలని కోరారు. దేశ రక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేస్తూ తమ భార్య పిల్లలను ఇంటి దగ్గరేవుంచి ఎక్కడో దేశ సరిహద్దులలో పని చేస్తున్న వారి త్యాగాలకన్న మించిన త్యాగం మరి ఏది లేదని కొనియాడినారు. ఈ సన్మాన కార్యక్రమములో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి డి.రమేష్, కార్యాలయ సిబ్బంది బదాం గంగామోహన్, ఉమేర్ పాల్గోన్నారు.

# కాంగ్రెస్ నాయకునికి పరామర్శ



తొలిఅడుగు, జమ్మికుంట, జూన్ 12 : జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరశురామ్ తల్లి లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా గంద్రపల్లిలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గ ఇన్చార్జి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పుస్తక ఆవిష్కరణ




తొలిఅడుగు, ధర్మపురి, జూన్ 12 : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జీవిత చరిత్రపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు, నూతి మల్లన్న రచించిన ఒక ప్రస్థానం పుస్తకాన్ని వెల్గటూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చల్లూరి. రాంచందర్ గౌడ్ మరియు మాజీ సర్పంచ్ చల్లూరి. రూపా రాణి నివాసంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు, మాట్లాడారు. ఈశ్వర్ సింగరేణి సంస్థ ల్లో కోల్ కట్టర్ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. అభ్యుదయ భావాలున్న ఈశ్వర్ సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ప్రభుత్వ విప్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిగా, పదవులను నిర్వహించి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపును సాధించారని, ఎంతో ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. 6 సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత ఈశ్వరిది అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, చల్లూరి. రామ్ చందర్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, కొప్పుల సురేష్, పెద్దూరి భరత్, రంగు తిరుపతి, బందెల రాజేష్, కనపర్తి సుధాకర్ రావు, గుండ జగదీశ్వర్, ఎర్రోళ్ల మహేష్, బాలసాని సత్యం, గర్వందుల స్వామి, అనుమాల తిరుపతి, మోత్కూర్ శేఖర్, పల్లెర్ల సతీష్, వో ల్లాల విజయలక్ష్మి, ఇప్ప లావణ్య, మేకల రాజేశ్వరి, శివరాత్రి నరేష్, మెరుగు అశోక్, గుమ్ముల అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు లబ్ది..ప్రణవ్..



- పట్టణాల్లో,గ్రామాల్లో పండగలా ముగ్గు పోసే కార్యక్రమం..
- గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను అందజేసిన ప్రణవ్.

తొలి అడుగు, జమ్మికుంట, జూన్ 12 : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల 14 వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు ప్రణవ్..ప్రజలు ప్రభుత్వం సూచించిన నియమాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని,పదేళ్ల నిరీక్షణ తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసే కార్యక్రమానికి హాజరవుతుండడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ మండలం సింగాపూర్,జూపాక గ్రామాల్లో 20 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు మిఠాయిలు పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి,మంత్రులకు,నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్లలో ఇళ్లు,రేషన్ కార్డు ఇవ్వాలని ప్రజల నుండి డిమాండ్ వచ్చిన వాటిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులను గుర్తించి రాజకీయలకు అతీతంగా ఇల్లు ఇస్తున్నామని అన్నారు.మొదటి విడతలో ఇళ్లు రాని వారు రానున్న 3 నెలల్లో మరో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం కొనసాగుతుందని ఎవరు ఆధర్యపడొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫాంలు అందజేత





తొలిఅడుగు, ధర్మపురి, జూన్ 12 : వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు ప్రారంభం అయినా రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మరియు మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ఆదేశాలతో మొదటి రోజున స్కూల్ ఇంచార్జి టీ. పద్మాలత గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాల పంపిణి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి గుమ్ముల వెంకటేష్, స్కూల్ చైర్మన్ వొళ్లలా విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు కొండల్ రెడ్డి, అటెండర్ ఎర్రోళ్ల రాజేందర్ పాల్గొనడం జరిగినది.

# జీఆర్టీ నుంచి గోల్డెన్ ఎలెవెన్ ఫ్లెక్సీ ప్లాన్

తొలిఅడుగు,ఆభరణాల రిటైలింగ్ దిగ్గజం జీఆర్టీ జువెలర్స్ తమ కస్టమర్ల కోసం గోల్డెన్ ఎలెవెన్ ఫ్లెక్సీ ప్లాన్‌ను ప్రారంభించింది. ఇది 11 నెలల పాటు బంగారంపై పెట్టుబడి పెట్టే ఆకర్షణీయమైన ప్లాన్. కనీస పెట్టుబడి రూ.1000. ఆ పైన ఎంత మొత్తంలో అయినా ఇన్వెస్ట్ చేయవచ్చు. వారు 11 నెలల అనంతరం తమకు ఇష్టమైన ఆభరణాలు కొనుగోలు చేయవచ్చునని జీఆర్టీ జువెలర్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇందులో రెండు ఆప్షన్లుంటాయి. ఒకటి బరువు ఆధారిత ప్లాన్ కాగా రెండోది విలువ ఆధారిత ప్లాన్. ఈ రెండింటిలో ఏదో ఒకటి కస్టమర్ ఎంచుకోవచ్చు. 18 శాతం వరకు ఎలాంటి తరుగు వసూలు చేయకపోవడం ఈ ప్లాన్ ప్రత్యేకత. బంగారం, వజ్రాలు, ప్లాటినం, వెండి ఆభరణాలన్నింటికీ ఈ ప్లాన్ వర్తిస్తుంది. బంగారం ధరలు భారీ ఆటుపోట్లకు గురవుతున్న ప్రస్తుత వాతావరణంలో ఇది కస్టమర్ల సొమ్ముకు విలువ చేకూర్చే చక్కని ప్లాన్ అని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ 'ఆనంద్' అనంత పద్మనాభన్ అన్నారు. నెలవారీ వాయిదా ఎంపిక నుంచి ఎప్పటికప్పుడు చెల్లింపులకు సంబంధించిన అలర్ట్‌లు జారీ చేయడం వరకు అన్నింటిలోనూ తమ నిపుణులు కస్టమర్లకు మార్గదర్శకం చేస్తారని చెప్పారు.

# హలం పట్టి పొలం దున్నగానే రైతు నేస్తం కాలేరు.

– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



తొలిఅడుగు, ధర్మపురి, జూన్ 12 : పెగడపెల్లి:రైతులకిచ్చిన హామీలు నెరవేర్చి రైతు సంక్షేమం గురించి ఆలోచించినప్పుడే రైతు నాయకులు అవుతారాని ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు చేతిలోని హలం తీసుకొని పొలం దున్నినట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వగానే రైతు నాయకులు కాలేరని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో రైతు భరోసా ఏడాదికి ఎకరాకు 15వేలు అని నమ్మించి 12 వేలకు కుదించిన ఇప్పటికి మూడు పంటలకు ఇవ్వలేదని వడ్లకు 500 రూపాయలు బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కుతు రైతులను మోసం చేసిందని అన్నారు. ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ అంటూ ప్రకల్భాలు పలికి రుణమాఫీ చేయకున్నా చేసినట్టు గొప్పలు చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.రైతు కూలీలకు ఏడాదికి 12వేల చొప్పున ఇస్తామని కౌలు రైతులకు ఎకరాకు 12 వేలు ఇస్తామని చెప్పి తెలంగాణా రైతాంగానికి తెడ్డు చూపిందని ఎద్దేవాచేశారు.గత రబీ సీజన్లో పండించిన పంటను సకాలంలో కొనకపోవడం సగానికి పైగా రైతులు తాము ఆరుగాలం కష్టపడి పడి పండించిన పంటను మిలర్లకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతే పట్టించుకునే నాయకుడే లేడని అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయి రంగు మారి మొలకలు వచ్చిన కొనుగోలు చేస్తామని చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అసమయంలో ఆదుకోని మంత్రులు ఇవాళ హలం పట్టి పొలం దున్నగానే రైతు ప్రభుత్వం కాలేదని ఇల్లు అలుకగానే పండుగ కాదన్న విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు గుర్తుపెట్టుకోవాలని అన్నారు.

# హలం పట్టి పొలం దున్నగానే రైతు నేస్తం కాలేరు.



– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..

తొలిఅడుగు, ధర్మపురి, జూన్ 12 : పెగడపెల్లి: రైతులకిచ్చిన హామీలు నెరవేర్చి రైతు సంక్షేమం గురించి ఆలోచించినప్పుడే రైతు నాయకులు అవుతారాని ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు చేతిలోని హలం తీసుకొని పొలం దున్నినట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వగానే రైతు నాయకులు కాలేరని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో రైతు భరోసా ఏడాదికి ఎకరాకు 15వేలు అని నమ్మించి 12 వేలకు కుదించిన ఇప్పటికి మూడు పంటలకు ఇవ్వలేదని వడ్లకు 500 రూపాయలు బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కుతు రైతులను మోసం చేసిందని అన్నారు. ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ అంటూ ప్రకల్భాలు పలికి రుణమాఫీ చేయకున్నా చేసినట్టు గొప్పలు చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.రైతు కూలీలకు ఏడాదికి 12వేల చొప్పున ఇస్తామని కౌలు రైతులకు ఎకరాకు 12 వేలు ఇస్తామని చెప్పి తెలంగాణా రైతాంగానికి తెడ్డు చూపిందని ఎద్దేవాచేశారు.గత రబీ సీజన్లో పండించిన పంటను సకాలంలో కొనకపోవడం సగానికి పైగా రైతులు తాము ఆరుగాలం కష్టపడి పడి పండించిన పంటను మిలర్లకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతే పట్టించుకునే నాయకుడే లేడని అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయి రంగు మారి మొలకలు వచ్చిన కొనుగోలు చేస్తామని చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అసమయంలో ఆదుకోని మంత్రులు ఇవాళ హలం పట్టి పొలం దున్నగానే రైతు ప్రభుత్వం కాలేదని ఇల్లు అలుకగానే పండుగ కాదన్న విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు గుర్తుపెట్టుకోవాలని అన్నారు.

## హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు



తొలిఅడుగు, జమ్మికుంట, జూన్ 12 : జమ్మికుంట పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు కసుబోసుల వెంకన్న పై మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ భర్త దేశిని కోటి నిన్న అర్ధరాత్రి 12 గంటలకు దాడి తలకు తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు,రాబోయే ఎన్నికల నేపథ్యంలో తనకు సపోర్ట్ చేయాలని బెదిరిస్తూ కర్రతో తలపై కొట్టడంతో తీవ్రంగా గాయాలయ్యని మరో గుర్తు తెలియని వ్యక్తి చేతులని పట్టుకొన్నాడని అడ్డువచ్చిన తన భార్యను కూడా కొట్టారని ఆరోపిస్తూ పోలీసులకు పిర్యాదు చేశాడని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపిన పోలీసులు. కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య విభేదాలకు కారణాలు ఏంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అని చెప్పుకునే కాసుబోసుల వెంకటేశ్వరు ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేశారని చర్చనీయాంశంగా మారింది.వీరి మధ్య రాజకీయ విభేదాలు కారణాలు కావని పర్సనల్ విషయాలు కావచ్చు అని వారి మధ్య విభేదాలను కాంగ్రెస్ పార్టీ లో వర్గ విభేదాలుగా మారుస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కుందారంలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ





తొలిఅడుగు, జనగామ,జూన్ 12 : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుందారంలో విద్యార్థినీ విద్యార్థులకు... ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు మరియు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బిట్ల రవిశంకర్ మాట్లాడుతూ గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు (మధ్యాహ్న భోజనంలో వారానికి మూడు గుడ్లతో పౌష్టికాహారం, ఉచిత పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్యాబోధన మొదలైనవి) మరియు వ్యక్తిగత శ్రద్ధతో కూడిన గుణాత్మక విద్య బోధనను వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యాయులు వి.శ్రీనివాసాచారి, పి వెంకటేశ్వర్లు, డి రజిత, కే కృష్ణవేణి, కే రమాదేవి, బి శ్రీనివాసాచారి, బి రాములు, ఎం సుధారాణి మరియు పాఠశాల సిబ్బంది సిద్ధార్థ పాల్గొన్నారు

## కట్టువాగు పూడికతీత పనులను పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

తొలిఅడుగు, మణుగూరు, జూన్ 12 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విప్పల సింగారం, గాంధీ నగర్ లో గల కట్టు వాగు పూడికతీత పనులను పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈసారి వచ్చే వర్షాకాలం దృష్టి సాధించి ముందుగానే పూడికతీత పనులు ప్రారంభించామని ఇకపై వరదలు రాకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. పనిలో జాప్యం జరిగితే సహించేది లేదని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఇ ఇ వెంకటేశ్వరరావు, డి ఇ రమేష్, ఏ ఇ ఇ సక్రు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



తొలిఅడుగు, ధర్మారం, జూన్ 12 : ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ప్రాథమిక చామనపల్లి పాఠశాలలో పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయులు సమావేశం అనంతరం ప్రభుత్వ ఉచిత బుక్కులను విద్యార్థులకు చామనపల్లి గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులతో కలిసి విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన ఉపాధ్యాయులు, ఈ కార్యక్రమంలో చామనపల్లి గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు అందజేసిన డిఇఓ





తొలిఅడుగుణ జనగామ,జూన్ 12 : ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట మరియు పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ ఓబులకేశ్వపూర్ పాఠశాలలో జిల్లా విద్యాశాకాధికారి శ్రీ దర్శనం భొజన్న మరియు మండల విద్యాశాకాధికారి శ్రీ శంకర్ రెడ్డి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు మరియు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిళ్ళ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం 40 మంది విద్యార్థులను నమోదు చేసి నాణ్యమైన విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బత్తెపు ఉమ, ఉపాధ్యాయులు సంధ్య, సూర్య నారాయణ, ఆడెపు శ్రీధర్, దామోదర్ రెడ్డి, శమీమ్, విష్ణుమూర్తి, రవీందర్, శాంతికుమారి, రవి కుమార్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత లెర్నింగ్ లైసెన్స్ ల పంపిణీ...


- ముఖ్య అతిథిగా హాజరైన ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు టాస్క్
- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ..
- సుంకిరెడ్డి సహకారంతో కల్వకుర్తి మండలం 24 గ్రామ పంచాయతీలకు చెందిన దాదాపు 90 మందికి పైగా అభ్యర్థులకు ఉచిత లెర్నింగ్ లైసెన్స్ ల అందజేత...



తొలిఅడుగు, కల్వకుర్తి, జూన్ 12 : కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత లెర్నింగ్ లైసెన్స్ ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నెల రోజులుగా కల్వకుర్తి మండలంలో గత సంవత్సరంలో ఐక్యత ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా లైసెన్స్ కొరకై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గ్రామాలవారిగా లెర్నింగ్ లైసెన్స్ అందించే ప్రక్రియలో బాగంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో లెర్నింగ్ లైసెన్స్ పొందిన అభ్యర్థులకు లెర్నింగ్ లైసెన్స్ లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మేము గత సంవత్సరంలో ఐక్యత ఫౌండేషన్ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కొన్ని అనివార్య కారణాల లైసెన్స్ లు అందించే ప్రక్రియ కొంచెం ఆలస్యం కావడం జరిగిందని, దరఖాస్తు పెట్టుకొని లెర్నింగ్ లైసెన్స్ ఎగ్జామినేషన్ పూర్తి చేసుకున్న వాళ్లందరికీ ఉచితంగా లెర్నింగ్ లైసెన్స్ అందిస్తున్నామని గురువారం కల్వకుర్తి మండలంలో దాదాపు 90 మందికి పైగా లెర్నింగ్ పత్రాలు అందజేశామని, మండలాల వారిగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గం మొత్తంగా దరఖాస్తు చేసుకున్న అందరికి అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు.లెర్నింగ్ లైసెన్స్ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ... ఇంత మంచి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి మేము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, సమాజంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా బాధ్యతతో ఉండాలని,అందరికి ఉచిత లైసెన్స్ అనే కార్యక్రమం చేపట్టిన సుంకిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో... మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసా బాలరాజ్, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,నంబి ఇస్తారీ,విజేందర్ రెడ్డి,మధు, పరమేష్,వినోద్ రెడ్డి,తిరుపతి రెడ్డి,ఎముకరవి, ఐలెన్,మహేందర్,యువజన నాయకులు శివప్రసాద్,పర్వపాకుల రమేష్,మాలిక్ లతో పాటు ఫౌండేషన్ సభ్యులు గణేష్,శ్రీపతి,శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బడిలో పుస్తకాల పఠనంలో గురువుల బోధనలో జ్ఞానాన్ని పొందుకునే నేర్పరితనం




తొలిఅడుగు, జనగామ,జూన్ 12 :
బడిలో పుస్తకాల పఠనంలో
గురువుల బోధనలో
జ్ఞానాన్ని పొందుకునే నేర్పరితనం
కానీ ఇవేవీ లేకుండానే
ఆనందాలను పొందకుండా
తల్లికి దూరంగా, తండ్రికి దూరంగా
ఆలనలేక పాలన లేక
ఎంతో మంది పిల్లలు
గనిలో ఖారా?నాలో మగ్గుతున్నారు.
చదవు లేక బుద్దులు నేర్పే వారు లేక
గాడి తప్పుతున్నారు.
చెత్త కుప్పల్లో చిత్తు కాగితాలు ఏరుతూ
గంజాయి పీల్చుతూ
వైట్నర్ మత్తులో జోగుతున్నారు
ఎండురెక్కలు,పుండు రెక్కలతో సావాసం చేస్తున్నారు.

ఇప్పటి దాకా ఎంతో మంది తమ బాల్యాన్ని కోల్పోయారు. కోల్పోతూనే ఉన్నారు. నేడు బాలకార్మిక వ్యతిరేక దినం.నేటి బాలలే రేపటి పౌరులు. పౌరులు బాగుంటేనే దేశం బాగుంటుంది. అందుకే చిన్నపిల్లలతో పని చేయించడాన్ని వ్యతిరేకించాలి. హెూటళ్లల్లో, దుకాణాల్లో, దాబాల్లో పని చేసే వారికి చేయూతనిద్దాం. నాకు చిన్నపిల్లలంటే చాలా ఇష్టం. వాళ్ల ఆటలు, పాటలు చాలా చాలా ఇష్టం. ఇప్పటికీ నేను చిన్నపిల్లలతో ఆడుతుంటాను. చిన్నపిల్లలతో పనిలోకి పంపిస్తున్న ఎంతో మంది తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చాను. ఎలాగూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతుంటారు కాబట్టి స్కూల్ బ్యాగ్స్, నోట్సులు, పెన్నులు ఆఖరకు పరీక్షలు అప్పుడు స్కేలు కంపాక్స్ బాక్స్ రబ్బరు పెన్సిల్ తో సహా కొనిచ్చి చదువు ముందుకు కొనసాగటానికి కాస్త సాయం చేద్దాం తల్లిదండ్రులకు, పౌర సమాజానికి నా విజ్ఞప్తి ఒక్కటే, పిల్లలను పనికి పంపించకండి. వారిని చదువుకోనియండి..ఎదగనీయండి..ఎందుకంటే భావి భారతం వారి చేతుల్లో ఉంది. కాలిబాట మాత్రమే ఉన్న ఆదివాసి గిరిజన తండాలకు గ్రామాలకు నిత్యావసరాలు, పళ్ళు,రగ్గులు ఇలా రకరకాలుగా సహాయం చేయడానికి వెళ్ళినప్పుడు మీ పిల్లలను ఏం పనికి పంపిస్తున్నావ్ అని వాళ్ళ వైపునే ఉండి అడిగినట్టు పిల్లల తల్లిదండ్రులను అడుగుతాను దానికి వాళ్ళు పని లేదు ఇంటి దగ్గరే మేం పనికి పోయి వచ్చేసరికి ఇల్లు చూసుకుంటది అని కొందరు, మాతో పాటు పనికి అని కొందరు, సమాధానం ఇస్తారు. అప్పుడు నేను వాళ్ళతో కాసేపు మాట్లాడి చదువుకోవడం వల్ల అందరికీ ఉద్యోగాలు రావు కానీ జ్ఞానం వస్తుంది దాని వల్ల సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పిస్తుంది కనీసం చదివించండి పెద్దయ్యాక వ్యవసాయం, వ్యాపారం చిన్నపాటి ఉద్యోగం అనేది ఆలోచించవచ్చు కానీ ముందు అయితే బడికి పంపండి వారితో మాట్లాడి నచ్చ చెబుతూ ఉంటాను. ఇది భారతీయ పౌరుడిగా నా దేశ అభ్యున్నతికి నా వంతు బాధ్యతగా చేస్తున్నాను మరి మీరు కనీసం మీకు తెలిసిన వాళ్ళు పిల్లలను పనికి పంపిస్తే వారితో మాట్లాడి బడి బాట పట్టేలా చేస్తారని ఆశిస్తున్నాను, ప్రభుత్వం కూడా ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ అని పథకాలను ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఎంతో మంది పిల్లల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. మనమూ చేయీ చేయీ కలిపి మన వంతు బాధ్యతగా బాలకార్మిక రహిత భారతదేశాన్ని తయారు చేద్దాం. మీ జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు యాదవ్

## గజ్వేల్ డివిజన్ పోలీస్ అధికారులతో ఏసీపి సమావేశం



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 12 : గజ్వేల్ ఏసీపి కార్యాలయంలో పెండింగులో ఉన్న కేసులపై సమీక్ష గజ్వేల్ ఏసిపి నరసింహులు సమావేశాన్ని నిర్వహించారు. నమోదైన కేసులు పరిశోధన ఏ స్థాయిలో ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి మాట్లాడుతూ ... ఆత్మహత్యల కేసులపై పారదర్శకంగా పరిశోధన చేసి అందుకు గల కారణాలు తెలుసుకొని ఆత్మహత్యల నివారణ గురించి కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. ప్రజలు కూడా చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే పోలీస్ స్టేషన్ కు వచ్చి చెప్పుకుంటే కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. గజ్వేల్ డివిజన్ పరిధిలోని రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, ముందస్తు ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు యువకులు మోటార్ సైకిల్ వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారణ గురించి ప్రతిరోజు విజబుల్ పోలీస్సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు, యువకులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతీరోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన చేసి సకాలంలో కేసులు ఫైనల్ చేయాలని తెలిపారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించాలన్నారు. కేసుల చేదనలో టెక్నాలజీ బాగా ఉపయోగించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఇన్స్పెక్టర్లు సైదా, ముత్యం రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు లతీఫ్, మహేందర్ రెడ్డి, గజ్వేల్ డివిజన్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసమే ప్రభుత్వ పాఠశాలలు

– జిల్లా విద్యాధికారి మాధవి



తొలిఅడుగు, జూన్ 12 : విద్యార్థుల సంపూర్ణ వికాసానికి, సమగ్ర అభివృద్ధి పెంపొందించుటకే ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. గురువారం ఉదయం ధర్మారం మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆమే సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా నెలకొని ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిని వివిధ రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దే అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారని అన్నారు. గత సంవత్సరం ధర్మారం మండలం పదవతరగతి ఫలితాల్లో మరియు ఎఫ్. ఎల్. ఎన్ చాంపియన్ షిప్ పోటీల్లో అగ్రభాగాన నిలవటం ఇక్కడి ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనం అని అన్నారు.తర్వాత ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం స్వయంగా తిని మధ్యాహ్నభోజన ఏజెన్సీల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే గురువారం నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ వివరాలను సమీక్షించారు.విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించారు. నూతనంగా పాఠశాలల్లో చేరిన విద్యారలకు అడ్మిషన్ వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు,

నూతన ప్రవేశాల్లో ప్రాథమిక పాఠశాల భేష్

పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో మొదటి రోజే పద్నాలుగు మంది విద్యార్థులు ప్రవేశం పొందటం పట్ల జిల్లా విద్యాధికారి మాధవి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించి విద్యార్థులకు ప్రవేశ పత్రాలను స్వయంగా అందించారు. ప్రవేటు పాఠశాలల నుండి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చి పాఠశాలలను బలోపేతం చేయడానికి ముందుకురావటం మంచి పరిణామం అనీ మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా పెద్దఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పిస్తూ అన్ని పాఠశాలల్ని బలోపేతం చేయటానికి కంకణబద్దులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,కాంప్లెక్ష్ రిసోర్స్ పర్సన్ ప్రేం సాగర్ ఉపాధ్యాయబృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

## విమాన ప్రమాదం చాలా బాధాకరమైనది



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 12 : అహ్మదాబాద్‌లో గురువారం నాడు జరిగిన ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన చాలా హృదయ విధారకమై సంఘటన అని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. ఈ దుర్ఘటనలో ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం తీరని విషాదం అన్నారు. ముఖ్యంగా ఈ విమానం మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కూల్పోవడంతో విద్యార్థుల ప్రాణాలు పోవడం మరింత తీవ్ర విషాదం అన్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ సంతాపం తెలియశారు. వారి కుటుంబాలకు మనోధైర్యం లభించాలని కోరుకుంటునన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



తొలి అడుగు, నిజామాబాద్, జూన్ 12 : మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ, సిఐటియు, ఏఐటియుసి సంఘాల బాధ్యులు మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు, టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల పారిశుద్ధ్య కార్యక్రమం పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులతో ఆదివారం, పండగ సెలవులు కూడా ఇవ్వకుండా పని చేయిస్తున్నారన్నారు. ఒకవైపు వర్షాలు కురుస్తుండడం, తగిన పనిముట్లు, భద్రతా పరికరాలు లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. సెలవులు లేకుండా విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నార న్నారు. కార్మికులకు పనిముట్లు, రైన్ కోట్లు గ్లౌజులు, బూట్లు ఇవ్వలేదన్నారు. పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా అన్ని రకాల పనిముట్లు, భద్రత పరికరాలు అందివ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. డిమాండుకు సరిపడా కార్మికుల సంఖ్య లేకపోవడంతో కార్మికులపై అధిక పనివారం పడుతుందన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన కమిషనర్ ఆదివారం, పండగ సెలవులు అమలు చేస్తామని, ఐడి కార్డులు, పనిముట్లు కార్మికులందరికీ త్వరలోనే అందజేస్తామని, మిగతా సమస్యలు కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరసింగరావు, నాయకులు ఫిరోజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## రాంభూపాల్ ను సన్మానించిన బిసిటియు నాయకులు



తొలిఅడుగు , నిజామాబాద్, జూన్ 12 : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియామకమైన రాంభూపాల్ ను బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శాలువా పూల బొకే తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలు గా బిసిల అభివృద్ధి కై అహర్నిశలు పోరాడుతున్న రాంభూపాల్ కు సముచిత ప్రాధాన్యం కల్పించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ. మోహన్, సలహాదారులు రమణ స్వామి, విజయ్ కుమార్, నాయకులు దాసు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగండ్‌తో సిరీస్‌కు ముందు శివాలెత్తిన టీమిండియా బ్యాటర్



తొలిఅడుగు ,ఐపీఎల్‌లో సంచలనం సృష్టించిన ఈ యంగ్ క్రికెటర్ తాజాగా జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో శివాలెత్తాడు. ప్రత్యర్థి బౌలర్లను చీల్చి చెండాడుతూ 90 బంతుల్లో ఏకంగా 190 పరుగులు చేశాడు. తద్వారా కఠినమైన గ్లాండ్ పర్యటనకు ముందు భారత జట్టులో ఎనలేని ఉత్సాహాన్ని తీసుకొచ్చాడు. 14 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి చెలరేగాడు. ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు చీజూలో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. క్రీజులో ఉన్న ఆద్యంతం 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్ కేవలం 90 బంతుల్లో 190 పరుగులు చేశాడు. వైభవ్ ఎన్ని సిక్సర్లు బాదాడో ఖచ్చితంగా తెలియదు కానీ క్రీజులో ఉన్నంత సేపు ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో భాగమైన వైభవ్ సూర్యవంశీ కేవలం 7 మ్యాచ్‌లు ఆడి 206 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 250కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్ సూర్యవంశీ, క్రిస్ గేల్ తర్వాత ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రెండవ బ్యాటర్ గా రికార్డు సృష్టించాడు. ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న వైభవ్ ఇంగ్లాండ్‌లో పర్యటించే అండర్-19 జట్టులో చోటు సంపాదించుకున్నాడు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు, బెంగళూరులో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో వైభవ్ మరోసారి అభిమానులను అలరించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో, భారత అండర్-19 జట్టు ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతుంది, ఆ తర్వాత 5 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతుంది. దీని తర్వాత, 2 మల్టీ-డే మ్యాచ్‌లు కూడా ఆడతారు. ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత అండర్-19 జట్టు: ఆయుశ్ మాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్‌సిన్హ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు (వైస్-కెప్టెన్‌ఢ వికెట్‌కీపర్), హర్వాన్ష్ సింగ్ (వికెట్‌కీపర్), ఆర్ ఎస్ అంబరీష్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్, యుద్ధజిత్ గుహా, ప్రణవ్ రాఘవేంద్ర, మొహమ్మద్ ఎనాన్, ఆదిత్య రాణా, అన్మోల్జీత్ సింగ్

## బుమ్రా సరసన స్పెషల్ ప్లేస్

తొలిఅడుగు ,ఉస్మాన్ ఖవాజా తన కెరీర్‌లో ఎన్నో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, ఈ ఔజ ఫైనల్ డకౌట్ మాత్రం అతని రికార్డులలో ఒక చెత్త అధ్యాయంగా మిగిలిపోనుంది. ఈ పేలవ ప్రదర్శన అతనిపై ఎంత ప్రభావం చూపుతుందో, రాబోయే ఇన్నింగ్స్‌లలో అతను ఎలా పుంజుకుంటాడో వేచి చూడాలి. క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (ఔజ) 2025 ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక ఫైనల్‌లో, ఖవాజా 20 బంతులు ఎదుర్కొని ఒక్క పరుగు కూడా చేయకుండానే డకౌట్‌గా వెనుతిరగడం అతని కెరీర్‌లోనే ఒక దురదృష్టకర ఘట్టంగా నిలిచింది. లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా బౌలింగ్ ఎంచుకున్నాడు. వాతావరణ పరిస్థితులు, పిచ్ స్వభావం పేసర్లకు అనుకూలంగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దక్షిణాఫ్రికా పేసర్లు కగిసో రబాడా, మార్కో జాన్సెన్ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లను ఉక్కిరిబిక్కిరి చేశారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ప్రారంభించిన ఉస్మాన్ ఖవాజాకు కగిసో రబాడా బౌలింగ్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. 7వ ఓవర్‌లోని మూడో బంతిని ఎదుర్కొన్న ఖవాజా, రబాడా స్వింగ్ బంతిని సరిగ్గా అంచనా వేయలేకపోయాడు. బంతి బ్యాట్ అంచుకు తాకి స్లిప్‌లో ఉన్న డేవిడ్ బెడింగ్హామ్‌కు సులువుగా క్యాచ్‌గా మారింది. 20 బంతులు ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరగడంతో, డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఒక ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ఆడిన అత్యధిక బంతుల్లో డకౌటైన వారిలో ఖవాజా ఉమ్మడిగా మూడో స్థానంలో నిలిచాడు. ఇది నిజంగా అతనికి, జట్టుకు ఒక ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే అంశంగా మారింది. గతంలో, 2023 ఔజ ఫైనల్‌లో కూడా




ఖవాజా డకౌట్ అయిన విషయం తెలిసిందే. దీంతో అతను ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్‌లలో అత్యధిక సార్లు డకౌటైన ఆటగాళ్ల జాబితాలో జస్ప్రీత్ బుమ్రా, తిలకరత్నే దిల్షాన్, బ్రెండన్ మెకల్లమ్ వంటి ఆటగాళ్ల సరసన నిలిచాడు. వీరంతా ఐసీసీ ఈవెంట్ ఫైనల్స్‌లో రెండు సార్లు డకౌట్ అయ్యారు.ఖవాజా పేలవమైన ప్రదర్శన ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్‌లో పెద్ద దెబ్బ తగిలింది. ముఖ్యంగా లార్డ్స్ లాంటి చారిత్రాత్మక మైదానంలో, డబ్ల్యూటీసీ ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లో ఒక ఓపెనర్ డకౌట్ అవ్వడం జట్టుపై తీవ్ర ప్రభావం చూపింది. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లు దక్షిణాఫ్రికా పేసర్ల దాడికి తడబడటంతో తొలి సెషన్‌లోనే కీలక వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఉస్మాన్ ఖవాజా తన కెరీర్‌లో ఎన్నో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, ఈ ఔజ ఫైనల్ డకౌట్ మాత్రం అతని రికార్డులలో ఒక చెత్త అధ్యాయంగా మిగిలిపోనుంది. ఈ పేలవ ప్రదర్శన అతనిపై ఎంత ప్రభావం చూపుతుందో, రాబోయే ఇన్నింగ్స్‌లలో అతను ఎలా పుంజుకుంటాడో వేచి చూడాలి.

## రోహిత్ శర్మ ఎఫెక్ట్.. ఈ డేంజరస్ ప్లేయర్‌కి నో ఛాన్స్..

తొలిఅడుగు , భారత జట్టు ప్రస్తుతం మార్పు దశలో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పదవీ విరమణ తర్వాత, జట్టు యాజమాన్యం కొత్త ప్రయోగాలు చేయడంలో నిమగ్నమై ఉంది. ఈ ఎపిసోడ్‌లో, యువ బ్యాట్స్‌మన్ శుభ్‌మాన్ గిల్‌కు టెస్ట్ జట్టు నాయకత్వం అప్పగించిన సంగతి తెలిసిందే. టీ20 ఇంటర్నేషనల్, టెస్ట్‌లకు వీడ్కోలు పలికిన తర్వాత, భారత బ్యాట్స్ మాన్ రోహిత్ శర్మ దృష్టి ఇప్పుడు వన్డే క్రికెట్ పైనే ఉంది. యువ ఆటగాళ్లు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి అవకాశం ఇవ్వడానికి అతను ఈ రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ కావాలని నిర్ణయించుకున్నాడు. ఇటువంటి పరిస్థితిలో రోహిత్ శర్మ దృష్టి 50 ఓవర్ల క్రికెట్‌లో సంచలనం సృష్టించడంపై ఉంటుంది. అయితే, రోహిత్ శర్మ కారణంగా, భారత జట్టులో భయంకరమైన ఆటగాడికి సమస్యలు పెరిగాయి. భారత జట్టు ప్రస్తుతం మార్పు దశలో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పదవీ విరమణ తర్వాత, జట్టు యాజమాన్యం కొత్త ప్రయోగాలు చేయడంలో నిమగ్నమై ఉంది. ఈ ఎపిసోడ్‌లో, యువ బ్యాట్స్‌మన్ శుభ్‌మాన్ గిల్‌కు టెస్ట్ జట్టు నాయకత్వం అప్పగించిన సంగతి తెలిసిందే. టీ20 కెప్టెన్సీ బాధ్యత సూర్యకుమార్ యాదవ్ భుజాలపై ఉంది. అదే సమయంలో, ఇప్పుడు రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌లో కెప్టెన్‌గా కొనసాగుతారని వార్తలు వస్తున్నాయి. అయితే, దీని కారణంగా యువ బ్యాట్స్‌మన్ భారీ నష్టాలను చవిచూడాల్సి రావచ్చు. రోహిత్ శర్మ సమక్షంలో భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ వన్డే జట్టులో స్థానం సంపాదించడం చాలా కష్టంగా మారింది. ఈ ఫార్మాట్‌లో హిట్‌మన్ ఓపెనింగ్ భాగస్వామి శుభ్‌మన్ గిల్. దీని కారణంగా, యశస్వి జైస్వాల్ ఇప్పటివరకు వన్డే క్రికెట్‌లో తన ప్రతిభను నిరూపించుకోలేకపోయాడు. అతను ఇప్పటివరకు ఒకే ఒక వన్డే



మ్యాచ్ ఆడాడు. అందులో అతను 15 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇప్పుడు రోహిత్ శర్మ మరికొంత కాలం 50 ఓవర్ల క్రికెట్ ఆడటం కొనసాగిస్తే, అతను తన వంతు కోసం చాలా కాలం వేచి ఉండాల్సి రావొచ్చు. టీం ఇండియా తరపున యశస్వి జైస్వాల్ ప్రదర్శన అద్భుతంగా ఉంది. అతను భారతదేశం తరపున 19 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతను 52.88 సగటుతో 1798 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతని పేరుతో నాలుగు సెంచరీలు, పది హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇందులో అతని అత్యుత్తమ స్కోరు 214 పరుగులు. మరోవైపు టీ20 గురించి మాట్లాడుకుంటే, అతను 23 మ్యాచ్‌ల్లో 723 పరుగులు చేశాడు. ఇటువంటి పరిస్థితిలో, యశస్వి జైస్వాల్ వన్డే క్రికెట్‌లో తన సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం లభిస్తే, అందులోనూ సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నాడు.

## రబడా దెబ్బకు ఆసీస్ ఢమాల్



తొలిఅడుగు ,: ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) ఫైనల్లో దక్షిణాఫ్రికా బౌలర్ కగిసో రబడా సంచలన బౌలింగ్‌తో ఆసీస్‌ను కట్టడి చేశాడు. లార్డ్స్ వేదికగా బుధవారం నుంచి ప్రారంభమైన డబ్ల్యుటిసి ఫైనల్లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాను రబడా ఐదు వికెట్లు పడగొట్టి కట్టడి చేశాడు. దీంతో ఆసీస్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 212 పరుగులకు ఆలౌటైంది. మూడో సెషన్‌లో 5వికెట్ల నష్టానికి 190 పరుగులతో పటిష్టంగా ఉన్న ఆసీస్ జట్టు 22 పరుగులకే చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. బ్యూ వెబ్‌స్టర్ (72బీ 92 బంతుల్లో 11 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (66బీ 112 బంతుల్లో 10 ఫోర్లు) అర్ధ శతకాలు చేశారు. మిగతా బ్యాటర్లు భారీ స్కోర్లు చేయలేకపోయారు. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమా బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని సఫారీ బౌలర్లు సార్థకం చేస్తూ.. ఉస్మాన్ ఖవాజాను రబడా డకౌట్ చేశాడు. ఆ తర్వాత కామెరూన్ గ్రీన్ (4)ను తక్కువ పరుగులకే పెవీలియన్‌కు పంపాడు. మ్యాచ్ మొదలైన కాసేపటికే కగిసో రబాడ ఒకే ఓవర్‌లో ఉస్మాన్ ఖవాజా (0), కామెరూన్ గ్రీన్ (4)ను ఔట్ చేశాడు. వీరిద్దరూ స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగారు. మార్నస్ లబుషేన్ (17బీ 56 బంతుల్లో), ట్రావిస్ హెడ్ (11)ని మార్కో యాన్సెన్ స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు పంపాడు. హెడ్ ఔటైన తర్వాత భోజన విరామం ప్రకటించారు. లంచ్ సమయానికి ఆసీస్ 67/4తో ఉంది. స్టీవ్ స్మిత్ (26లిబీ 51 బంతుల్లో) క్రీజులో ఉన్నాడు. తొలి సెషన్‌లో సఫారీ బౌలర్లు చెలరేగడంతో ఆసీస్ జట్టు లంచ్‌లోపే నాలుగు వికెట్లు పడగొట్టి పట్టు బిగించారు. తొలి సెషన్‌లో 4 వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో ఒకే వికెట్ కోల్పోయి 123 పరుగులు చేసింది. ఆ తర్వాత టీ విరామ సమయానికి ఆస్ట్రేలియా 5వికెట్ల నష్టానికి 190 పరుగులతో పటిష్టంగా నిలిచింది. టీ విరామ సమయానికి స్టీవ్ స్మిత్ (66) వెబ్‌స్టర్ (55) క్రీజ్‌లో ఉన్నారు. ఈ జోడీ ఐదో వికెట్‌కు అప్పటికే 79 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. టీ విరామం తర్వాత దక్షిణాఫ్రికా బౌలర్లు చెలరేగారు. క్రీజ్‌లో కుదురుకున్న స్మిత్‌ను పార్ట్‌టైమ్ బౌలర్ మార్క్‌క్రమ్, వెబ్‌స్టర్‌ను రబడా ఔట్ చేశారు. ఆ తర్వాత లోయర్ ఆర్డర్ బ్యాటర్లను సఫారీ బౌలర్లు క్రీజ్‌లో కుదురుకోనివ్వలేదు. కెప్టెన్ పాట్ కమిన్స్ (1)ను సింగిల్ డిజిట్‌కే పెవీలియన్‌కు పంపిన దక్షిణాఫ్రికా బౌలర్లు.. లియాన్(0), స్టార్క్(1)లను పెవీలియన్‌కు పంపారు.

## ఇంగ్లండ్ క్లీన్ స్వీప్



తొలిఅడుగు ,వెస్టిండీస్‌తో జరిగిన మూడో, చివరి టి20లో ఆతిథ్య ఇంగ్లండ్ 37 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఇంగ్లండ్ సిరీస్‌ను 30తో క్లీన్‌స్వీప్ చేసింది. ఇంతకుముందు వన్డే సిరీస్‌లోనూ ఇంగ్లండ్ వైట్‌వాష్ చేసిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 248 పరుగుల భారీ స్కోరును సాధించింది. ఓపెనర్లు జేమీ స్మిత్, బెన్ డకెట్‌లు జట్టుకు విధ్వంసక ఆరంభాన్ని అందించారు. చెలరేగి ఆడిన స్మిత్ 26 బంతుల్లోనే ఐదు సిక్సర్లు, 4 ఫోర్లతో 60 పరుగులు చేశాడు. ఇక డకెట్ 46 బంతుల్లో 10 బౌండరీలు, రెండు సిక్స్‌లతో 84 పరుగులు సాధించాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 8.5 ఓవర్లలోనే 120 పరుగులు జోడించారు. కెప్టెన్ హ్యారీ బ్రూక్ 22 బంతుల్లో 35 (నాటౌట్), జాకబ్ 36 (నాటౌట్), జోస్ బట్లర్ 10 బంతుల్లో 22 పరుగులు మెరుపులు మెరిపించడంతో ఇంగ్లండ్ భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 211 పరుగులు చేసి గట్టి పోటీ ఇచ్చింది. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన షాయ్ హెూప్ వేగంగా 45 పరుగులు చేశాడు. హెట్‌మెయిర్ 8 బంతుల్లోనే 26 పరుగులు సాధించాడు. ఇకద చెలరేగి ఆడిన రొమన్ పొవెల్ 45 బంతుల్లోనే 4 సిక్సర్లు, 9 ఫోర్లతో 79 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హెూల్డర్ (25) పరుగులు సాధించాడు. మిగతావారు విఫలం కావడంతో విండీస్‌కు ఓటమి తప్పలేదు.

## నిలకడగా రాణించి.. వన్డే పగ్గాలు అందుకున్న ఆల్‌రౌండర్..!

తొలిఅడుగు ,: ప్రాణంగా ప్రేమించిన ఆటలో నిలకడగా రాణించిన యువ క్రికెటర్‌కు అందుకు తగిన గౌరవం దక్కింది. ఇన్నాళ్లు జట్టు సభ్యుడిగా ఉన్న అతడు ఇకపై నాయకుడిగా అందర్నీ ఒక్కతాటిపై నడిపించనున్నాడు. అతడు ఎవరో కాదు మెహిదీ హసన్ మిరాజ్ . గత కొంతకాలంగా మూడు ఫార్మాట్లలో బంగ్లాదేశ్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న మిరాజ్ వన్డే సారథిగా ఎంపికయ్యాడు. నజ్ముల్ హుసేన్ శాంటో నుంచి అతడు పగ్గాలు స్వీకరించనున్నాడు. సీనియర్లను కాదని ఈ యువ ఆల్‌రౌండర్‌కు కెప్టెన్సీ అప్పగించడం బంగ్లా క్రికెట్‌లో సంచలనమనే చెప్పాలి. %శాంటో వారసుడిగా వన్డే సారథ్యాన్ని స్వీకరించనున్న మిరాజ్ ఏడాది పాటు ఈ హెూదాలో కొనసాగుతాడని బంగ్లాదేశ్ బోర్డు తెలిపింది. 'మిరాజ్ గత కొంత కాలంగా అద్భుతంగా ఆడుతున్నాడు. మూడు ఫార్మాట్లలో అతడు బ్యాటుతో, బంతితో నిలకడగా రాణిస్తున్నాడు. యువకుడైన అతడు తన సంచలన ప్రదర్శనతో జట్టుతో ఉత్సాహం నింపుతూ అందరిలో స్ఫూర్తి నింపుతున్నాడు. అందుకే.. మిరాజ్‌కు వన్డే కెప్టెన్సీ అప్పగించాలని బోర్డు భావించింది' అని బీసీబీ క్రికెట్ ఆపరేషన్స్ కమిటీ సభ్యుడు నజ్ముల్ అబెదీన్ వెల్లడించాడు.

## లార్డ్స్‌లో వికెట్ల వేట.. రికార్డుల మోత మోగించిన కమిన్స్

తొలిఅడుగు ,: ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ రికార్డుల మోత మోగించాడు. లార్డ్స్ మైదానంలో సంచలన స్పెల్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లను వణికించిన ప్యాటీ.. పలు రికార్డులు తన పేరిట రాసుకున్నాడు. లంచ్ తర్వాత డేవిడ్ బెడింగమ్(45) ను ఔట్ చేసిన ఆసీస్ సారథి ఐదో వికెట్‌తో చరిత్రకెక్కాడు. ప్రతిష్మాత్మక లార్డ్స్ మైదానంలో ఈ ఘనత సాధించిన ఐదో కెప్టెన్‌గా అతడు రికార్డుపుటల్లో చోటు సంపాదించాడు. అంతేకాదు సుదీర్ఘ ఫార్మాట్‌లో 300ల వికెట్ల క్లబ్‌లో చేరాడీ పేస్ గన్. తద్వారా ఈ మైలురాయికి చేరువైన ఎనిమిదో ఆసీస్ బౌలర్‌గా నిలిచాడు కమిన్స్. లార్డ్స్‌లో 5 వికెట్లు తీసిన నాలుగో బౌలర్‌గా కమిన్స్ రికార్డు సృష్టించాడు. డబ్ల్యూటీసీ ఫైనల్లో సఫారీ బ్యాటర్లను క్రీజులో నిలవనీయని ఆసీస్ సారథి.. 6-28తో తమ జట్టును పోటీలోకి తెచ్చాడు. అతడి కంటేముందు ఈ మైదానంలో ఐదేసి వికెట్లు తీసిన వాళ్లు.. గబ్బీ అల్లెన్(ఇంగ్లండ్), బాబ్ విల్స్(ఇంగ్లండ్), డానియల్ వెటోరీ (న్యూజిలాండ్).

